18 వ వసంతంలోకి ...
# సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 31 డిసెంబర్ 2024 పేజీలు : 9

## టీటీడీ సిఫార్సు లేఖలపై స్పందించిన స్పీకర్ ప్రసాద్ కుమార్



**- చంద్రబాబు, టీటీడీ చైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపిన స్పీకర్ ప్రసాద్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (డిసెంబర్ 30):కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనానికి తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎంపీ లు, ఎంఎల్ఏలు, ఎమ్మెల్సీల సిఫారసు లేఖలను అంగీకరించాలని నిర్ణయం తీసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు లకు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.సిఫారసు లేఖల అంగీకారంతో తెలంగాణ భక్తులకు వెంకటేశ్వర స్వామి దర్శనం, వసతి మరింత సులభమవుతుందన్నారు.తిరుమలలో తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను అంగీకరించాలని కొద్ది రోజుల క్రితం తను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు కి వినతిపత్రం అందించడం జరిగిందన్నారు.సిఫారసు లేఖల అంగీకారానికి ఆమోదం తెలిపినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు లకు తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధుల తరుపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### తుర్కయంజాల్ మున్సిపాలిటీలో
# జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు

- మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై పత్రిక ప్రకటనలకే పరిమితమైన అధికారుల చర్యలు
- అనుమతులు లేని నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న వైఖరిలో జాడలేని అధికారుల చర్యలు , మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి
- రాత్రికి రాత్రే నిర్మాణాల కొనసాగింపు, తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న హెచ్ఎండిఏ, మున్సిపల్, అధికారులు




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 31) : తుర్కయంజాల్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు జోరుగాకొనసాగుతున్నాయి.మున్సిపాలిటీలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన, ప్రభుత్వ స్థలాలు, పార్కు స్థలాలు కబ్జా పెట్టిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, ప్రతి ఒక్కరు తప్పనిసరి నిర్మాణాలకు కావాల్సిన అనుమతులు పొందాలని తెలిపిన తుర్కయంజాలు మున్సిపల్ అధికారులు కేవలం పత్రిక ప్రకటనలకే వారి చర్యలు పరిమితమయ్యాయని అధికారులపై విమర్శలు వెలువెత్తుతున్నాయి.

మిగతా 2లో

# తగ్గిన పాల ధరలు.. పెరిగిన దాణా రేట్లు..

- నష్టపోతున్న పాడి రైతులు
- వీరాపూర్ చంద్రకాంత్ రెడ్డి





చౌడాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30): పాల సేకరణ ధరను ప్రైవేట్ డెయిరీలు తగ్గిస్తున్నాయి.దీంతో పాడి రైతులు నష్టాల పాలవుతున్నారని వీరాపూర్ చంద్రకాంత్ రెడ్డి అన్నారు.దాణా రేట్లు పెరుగుతూ ఉండడం,పాల రేట్లు తగ్గుతూ ఉండడంతో రైతులు నష్టాల పాలవుతున్నారు.పక్క రాష్ట్రాల నుంచి పాలు సేకరిస్తున్న తరుణంలో పాల ధర తగ్గిస్తున్న హెరిటేజ్, విజయ డెయిరీలు మార్కెట్లో మాత్రం మంచి రేటుకే పాలను అమ్ముకుంటున్నాయి. వ్యవసాయా నికి అనుబంధంగా రైతులు పాడి వైపునకు దృష్టి సారిస్తున్నారు.దీంతో పాడి పరిశ్రమ వృద్ధి చెందుతోంది. ఒక్కో గేదె,ఆవును రూ 1.20 వేలు అంతకన్నా ఎక్కువ రేట్లకు కొనుగోలు చేస్తున్నారు.

మిగతా 2లో

### న్యూ ఇయర్ వేడుకలపై
# పోలీసుల నిఘా



జల్ పల్లి,మేజర్ న్యూస్ (డిసెంబర్ 30):నూతన సంవత్సర వేడుకలలో పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ కార్యకలాపాలను నిరోధించడానికి, మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి, బాలాపూర్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్సైలు షేక్ యూసుఫ్ జానీ, శ్రీనివాస్, ప్రసాద్ సిబ్బందితో కలిసి హోటల్లు, రెస్టారెంట్లు,ఫామ్ హౌస్ లపై సోమవారం తనిఖీలు నిర్వహించారు. నిషిద్ధ డ్రగ్స్ వినియోగించరాదని, డ్రగ్స్ వ్యాపారులు, వినియోగదారులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారన్నారు. డ్రగ్స్, గాంజా లాంటి నిషిద్ధ మత్తు పదార్థాలను ఉపయోగించరాదని, వాటిపట్ల ఏదైనా సమాచారం ఉంటే 8712662366 లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడమే పోలీసుల లక్ష్యమని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (డిసెంబర్ 30): ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జై న్ అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు )సుదీర్, ఆర్డిఓ వాసు చంద్రగార్లతో కలిసి స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (79) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఇతర అధికారులుపాల్గొన్నారు.



### తుర్కయంజాల్ మున్సిపాలిటీలో

# జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు

**మొదటిపేజీ తరువాయి...** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామం నుండి ఓఆర్ఆర్ కి వెళ్లే దారిలో రెడ్డి సంఘంకు సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా రీసార్ట్స్ పేరుతో అక్రమ నిర్మాణాలు కోకోలలుగా వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు చేపడుతున్న సంబంధిత అధికారులకు సమాచారం వచ్చిన, వార్త పత్రికల్లో అక్రమ నిర్మాణాలపై పల్ కథనాలు వచ్చిన అధికారులు మాత్రం చర్యలు తీసుకునే పాపాన పోలేదని స్థానికులు అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు.అదే విధంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు నిత్యం రాకపోకలు కొనసాగించే సాగర్ రహదారికి ఇరువైపులా ఎలాంటి అనుమతులు లేకుండా అధికారుల కళ్ళేదుటే అనేక భారీ కమర్షియల్ నిర్మాణాలు చేపట్టిన, అటు హెచ్ఎండిఏ అధికారులు, ఇటు మున్సిపల్ అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా అందిన కాడికి దోచుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని , కిందిస్థాయి టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నతాధికారులకు అక్రమాలపై సరైన నివేదిక ఇవ్వడంలో కూడా టౌన్ ప్లానింగ్ సిబ్బంది చేతివాటం ఉందన్నట్టుగా స్థానికుల్లో విమర్శలు గుప్పుమం టున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో నిర్మించే అక్రమ రీసార్ట్స్ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో అధికారుల చేతివాటం భారీగా ఉన్నట్టు పల్ విమర్శలు వినిపించడంలో ఆంతర్యామేమి లేదనే అనొచ్చని పలువురు స్థానికుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.గతంలో అక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది నిర్మాణ పనులను నిలిపివేసిన, నిర్మాణాదారులు మాత్రం తమకు అడ్డెవరు అన్నట్టుగా పనులు యధావిధిగా కొనసాగిస్తున్న అధికారులు మాత్రం తమకేమి పట్టనట్టుగా వ్యవహరించడం విడ్డూరంగా ఉందని, అక్రమ నిర్మాణాలు సక్రమాలు ఎలా అయ్యాయని పలువురు అధికారులపై మండిపడుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# న్యూ ఇయర్ వేడుకలపై మీర్పేట్ సీఐ సూచనలు

## ప్రజల భద్రతే మా లక్ష్యం : సీఐ నాగరాజు



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 30): నూతన సంవత్సర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయా ఘటనలు జరగకుండా ప్రజలందరు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని మీర్పేట్ సీఐ నాగరాజు సూచనలతో శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శాంతి పరిరక్షణలో భాగంగా పై అధికారుల ఉత్తర్వు మేరకు మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని కాలనీలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ వారికి సహకరించగలరనీ కోరారు. మద్యం సేవించి రోళ్లపైన వాహనాలను నడపరాదు, పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం పట్టుబడితే చట్టరీత్యా చర్యలు ఉంటాయాన్నారు. మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట వరకు దుకాణాలకు రెస్టారెంట్లు కు తెరుచ్చుకోవడానికి అనుమతి ఉంది. తర్వాత నిర్వాహకులు తమ తమ దుకణాలు రెస్టారెంట్లు పాన్ షాప్లు మూసివేయాలి, వాహనాలను రోడ్లపై నిలిపి శుభాకాంక్షలు తెలుపుకోవడం కేక్ కటింగులు చేయడం వలన ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందన్నారు. తోటి పౌరులకు అసౌకర్యం కల్పించవద్దు, ప్రజలు భద్రతే మా లక్ష్యం అని మీర్పేట్ పోలీస్ ఇన్స్పెక్టర్ నాగరాజు పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

# నూతన సంవత్సర సందర్భంగా బాలాపూర్ పోలీసుల ప్రత్యేక నిఘా



## "సీ ఐ సుధాకర్ పోలీసులతో పర్యటన"

బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 30): డిసెంబర్ 31 అనంతరం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బాలాపూర్ పోలీసులు అప్రమత్తమయ్యారు. అనుమానం ఉన్న బస్తీల్లో పోలీసులతో సీఐ సుధాకర్ పర్యటించారు. ఈ నేపథ్యంలో హెటళ్లు మండీలు, రిసార్ట్స్ ల లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా డ్రగ్స్ ఉపయోగించే వారిని పట్టుకునేందుకు ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేసినట్లు పోలీసు శాఖ ఒక ప్రకటనలో తెలిపారు. డ్రగ్ పెడ్లర్స్ వినియోగదారులు మీకు ఎవరైనా కనిపిస్తే ఈ 8712662366 కు ఫోన్ చేయాలని ఏసీపీ మహేశ్వరం లక్ష్మీకాంతరెడ్డి ఎస్ హెచ్ ఓ బాలాపూర్ సుధాకర్ తదితరులు తెలిపారు.

# ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధి ప్రోత్సాహం కోసం గీతం అవగాహన

## చెన్నా డిజిటల్ సొల్యూషన్స్, స్ట్రక్చరల్ సొల్యూషన్స్, ఇంక్లైన్ ఇన్వెన్షన్స్ తో విడివిడిగా ఒప్పందాలు





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించి, ఆవిష్కరణలను ప్రోత్సహించి, భవిష్యత్ నాయకులుగా, వ్యవస్థాపకులుగా వారు ఎదగడానికి మార్గం సుగమం చేసేలా ఇటీవల మూడు కీలకమైన అవగాహనా ఒప్పందాలను విడివిడిగా చేసుకుంది. చెన్నా డిజిటల్ సొల్యూషన్స్ (సీడీఎస్), స్ట్రక్చరల్ సొల్యూషన్స్ (ఎస్ఎస్), ఇంక్లైన్ ఇన్వెన్షన్స్ (ఐఐ)లతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. పరిశ్రమలో విశ్వవిద్యాలయ సంబంధాలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ ఎంవోయూలపై సంతకం చేసింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, విద్యార్థులకు ఇంటర్న్ షిప్, ప్లేస్ మెంట్ అవకాశాలను అందించడంపై సీడీఎస్ తో కుదుర్చుకున్న అవగాహనా ఒప్పందం దృష్టి పెడుతుంది. పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యాలను మెరుగు పరచి, వారిని ఆయా రంగాలకు తగ్గ నిపుణులుగా తీర్చిదిద్దడానికి స్ట్రక్చరల్ సొల్యూషన్స్ తోడ్పడుతుంది. గీతంలో సిలికార్ కోర్ ఏఐఆర్ అండ్ డీ కేంద్రాన్ని ఇంక్లైన్ ఇన్వెన్షన్స్ ఏర్పాటు చేస్తుంది. ఇది సిస్టమ్-ఆన్-చిప్ (ఎస్ఓసీ) ప్లాట్ ఫారమ్ లలో కృత్రిమ మేథతో నడిచే వీడియో అనలిటిక్స్, ప్రసార పరిష్కారాలలో ప్రత్యేకత కలిగి ఉంది. మూడేళ్ల పాటు అమలులో ఉండే ఈ ఒప్పందాలపై గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖర న్, సీడీఎస్ ఎండీ డి.సత్యనారాయణ చెన్నప్రగడ, ఎస్ఎస్ ఎండీ ఈ.ద్వారకానాథ్, ఐఐ సహ-వ్యవస్థాపకుడు, సీటీవో డాక్టర్ బి.ప్రదీప్ కుమార్ సంతకాలు చేశారు. గీతం ప్రతినిధులు డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, ఫక్ర్యూఎద్దీన్ షేక్, దామోదర్ తదితరులు ఈ అవగాహనా ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తగ్గినా పాల ధరలు.. పెరిగిన దాణా రేట్లు..

**మొదటిపేజీ తరువాయి...** ఒక్క రైతు పది అంతకంటే ఎక్కువ సంఖ్యలో పాడి పశువులను సాకుతున్నారు. దీనివల్ల తమతోపాటు మరికొందరికి ఉపాధి కల్పిస్తున్నారు.చౌడాపూర్ మండలంలో వేల ఆవులు,వందలలకు పైగా గేదెలు ఉన్నాయి.వీటి నుంచి ప్రతిరోజూ సుమారు 5 వేల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయని అంచనా వీటిలో ప్రైవేట్ డెయిరీ అయిన హెరిటేజ్,ఇతర ప్రైవేట్ డెయిరీలు ఎక్కువగా పాలను సేకరిస్తాయి.

**పాల సేకరణ రేటు తగ్గింపు:**

ఈ మదర్ డెయిరీ,విజయ డెయిరీ ఇతర డెయిరి నుంచి రైతులకు బిల్లులు ఆలస్యంగా వస్తున్నాయి.ఒక్కో రైతుకు నెలకు పైగా బిల్లులు పెండింగులో ఉన్నాయి. **భారీగా పెరిగిన దాణా రేట్లు:** పాడి పశువులకు పత్తి పిండి,గోధుమ, తవుడు,పల్లీ,కంది,మక్కలను దాణాగా ఉపయోగిస్తున్నారు.గతంతో పోలిస్తే వీటి ధర ఇప్పుడు భారీగా పెరిగింది. ప్రతీ దాన దగ్గర 1కిలోకి సుమారు రూ.30 నుండి రూ.50 పడుతుంది. వీటితో పాటు అన్ని దానాలా రేట్లు పెరిగాయి.8 నుంచి 10 లీటర్లు పాలు ఇచ్చే ఆవు, గేదెకు ప్రతి రోజు 5 కిలోల దాణా పెట్టాల్సి ఉంటుంది. అంతేగాకుండా పశుగ్రాసం అందించడంతోపాటు మందుల ఖర్చు కూడా ఉంటుంది. ఒక్క ఆవు లేదా గేదెను కొనాలంటే రూ.1.20 వేల నుంచి రూ.1.50 వరకు వెచ్చించాల్సి ఉంటుంది. ఇంత పెట్టుబడి పెట్టి ఒకరిద్దరు వర్కర్లను నియమించుకొని డెయిరీల్లో పాలు పోస్తే తగ్గిన ధరల వల్ల ఆదాయం ఏమీ మిగలడం లేదని చంద్రకాంత్ రెడ్డితో పాటు ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటర్నేషనల్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ లో అండర్-11 బాలుర విభాగంలో ఛాంపియన్‌గా పట్లోళ్ల ఇంద్రారెడ్డి




సోమాజిగూడ/మేజర్ న్యూస్ : మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి మనవడు పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఇంటర్నేషనల్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ లో అండర్-11 పురుషుల విభాగంలో ఛాంపియన్ గా నిలిచాడు. జూబ్లీహిల్స్ రోడ్ నెం-11లోని ఏకాగ్ర చెస్ అకాడమీలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ కు సంబంధించిన వివరాలను అకాడమీ సీఈఓ సందీప్ నాయుడు వెల్లడించారు. కాన్పూర్లో గతవారం క్రిష్ణ గోపాల్ కపూర్ మెమోరియల్ ఇంటర్నేషనల్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ ను ఐదు రోజుల పాటు నిర్వహించారు. టోర్నమెంట్లో అకాడమీకి చెందిన పట్లోళ్ల ఇంద్రారెడ్డి, భరత్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారని, అండర్-11 పురుషుల విభాగంలో పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఛాంపియన్ గా నిలిచాడని, ఓపెన్ కేటగిరీలో అన్ని గేమ్స్ విజేతగా నిలిచి భరత్ కుమార్ రెడ్డి లక్షరూపాల ప్రైజ్ ని గెలిచాడని తెలిపారు. పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఫిడే రేటింగ్స్ తన పాయింట్స్ ని మెరుగుపరుచుకున్నాడని సందీప్ నాయుడు తెలిపారు. గ్రాండ్ మాస్టర్స్ అవ్వడమే తమ లక్ష్యమని విజేతలు పేర్కొన్నారు.

## తిరుమలనగర్‌లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ లో సోమవారం స్థానిక కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ జలమండలి జీఎం సునీల్ కుమార్, డీజీఎం అక్షిత, మేనేజర్ నవీన్ లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా తిరుమల నగర్, జవహర్ నగర్ ఏరియాలలో మంజీరా వాటర్ ప్రెషర్ తక్కువగా వస్తుందని కాలనీ వాసులు కార్పొరేటర్ కు తెలిపారు. దీనికి ఆయన వెంటనే స్పందించి, అధికారులను పిలిపించి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు, కిషోర్, నారాయణతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# చీటింగ్ కేసులో ఇద్దరికీ సంవత్సరం జైలు

● 6 వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడి

పూడూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః
చీటింగ్ కేసులో ఇద్దరు వ్యక్తులకు సంవత్సరం జైలు శిక్షతో పాటు ఆరువేల జరిమానా విధిస్తూ పరిగి మెజిస్ట్రేట్ నాగుల స్వప్న తీర్పు వెలువరించారు. స్థానిక ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... పూడూర్ మండలం చన్గోమూరు గ్రామానికి చెందిన 1.రామచంద్ర రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి, 2.సత్తార్ ఖాన్ తండ్రి బందే అలీఖాన్ అను ఇద్దరు వ్యక్తులు చన్గోముల్ గ్రామానికి చెందినవారికి చీటింగ్ కేసులో సంవత్సరం జైలు తోపాటు జరిమానా విధించినట్లు తెలిపారు. షకీల్ (ఖాజా మునిరుద్దీన్ అహ్మద్) అంగడి చిట్టంపల్లి వారి ఫిర్యాదు మేరకు 2012లో అప్పటి ఎస్ఐ మక్సులు అలీ కేసు నమోదు చేసి చార్జీ వేసినట్లు తెలిపారు. పరిగి కోర్ట్ అడిషనల్ పి. యాదయ్య వాదనలు విన్న తర్వాత కేసు పూర్వపరాలు పరిశీలించి నిందితులకు శిక్ష పడినట్లు తెలిపారు.

## బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే

# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

● కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

బొంరాస్‌పేట్, డిసెంబరు 30 (మేజర్‌న్యూస్): బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం బొంరాస్‌పేట్, దుద్యాల మండల కేంద్రాల్లో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్, ఆవుటి శేఖర్‌లతో కలిసి వివిధ గ్రామాలకు చెందిన 149 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపడుచుల పెళ్లిలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాంచంద్రారెడ్డి, వెంకట్రాములుగౌడ్, సంతోష్‌కుమార్, రవిగౌడ్, కిష్టప్ప, ప్రకాశ్‌గౌడ్, భీమయ్యగౌడ్, మెరుగు వెంకటయ్య, పులేందర్‌రెడ్డి, క్రిష్ణ, ఖాజా, వేణుగోపాల్, సత్యనారాయణ, ఎంపీడీవో వెంకన్నగౌడ్, డిప్యూటీ తహసీల్దార్ వీరేశ్‌బాబు, ఆర్ఐ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమం



యాలాల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః
మండలం పరిధిలోని పగిడ్యాల్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పౌరహక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మార్వో, ఎస్ఐ గిరి మాట్లాడుతూ...
గ్రామంలో పౌర హక్కులపై అవగాహన నిర్వహించారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, అంజయ్య సాంఘిక సంక్షేమ శాఖ అధికారి వీరనందం,ఎస్ఐ గిరి పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చట్టం నుంచి ఎవరు తప్పించుకోలేరు జాగ్రత్త

● చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● ఎస్ఐ మధుసూదన్ రెడ్డి

పూడూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః
చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న రుగ్మతలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థులు గురువులను పెద్దలను గౌరవించాలని తెలిపారు. పాఠశాల నుంచి క్రమశిక్షణను అలవర్చుకోవాలన్నారు తప్పులు చేసి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఫోక్సో లాంటి కఠినమైన చట్టాలు అమలులో ఉన్నాయని తెలిపారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అదుపు చేయటానికి పోలీస్ యంత్రాంగం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు అక్కడక్కడ గ్రామాలలో వీధి నాటకాలు రూపంలో ప్రజలకు అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ మధుసూదన్ రెడ్డి

కార్యక్రమాలు కల్పిస్తున్నా మన్నారు. తల్లిదండ్రులు బాల్యవివాహాలు చేయరాదని తెలిపారు. ప్రజలు ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఐ సుభాష్, ఎమ్మార్వై శ్రావ్య సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ మయూద్దీన్, పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ గౌడ్, పోలీస్ సిబ్బంది నిరంజన్ పెంటయ్య, గ్రామ పెద్దలు శ్యాంసుందర్ రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొందపల్లి రమేష్, ముస్తఫా, శ్రీనివాస్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు జవాబు దారి తనంగా ఉండాలి

● అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

● ప్రజావాణిలో 123 ఫిర్యాదులు స్వీకరణ



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః ప్రజలనుండి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి పారదర్శకత పాటించాలని, సమస్యలు పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి 123 ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి డిఆర్ఓ శంకర్ కుమార్ సహా ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

# వేడుకలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి

● శామీర్ పేట, జీనోమ్ వ్యాలీ సీఐల హెచ్చరిక

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా, చట్టానికి అనుగుణంగా నిర్వహించుకునేందుకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని శామీర్ పేట సీఐ శ్రీనాథ్, జీనోమ్ వ్యాలీ సీఐ వెంకట్ రెడ్డి సూచించారు. సోమవారం వేర్వేరు ప్రకటనలలో, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.




తుర్కపల్లి జీనోమ్ వ్యాలీ సీఐ వెంకట్ రెడ్డి

**పోలీసు సూచనలు నిబంధనలు:**

1. ఉత్సవాల గడువు: వేడుకలను రాత్రి 12:30 గంటలలోపు ముగించాలి. ఆ తర్వాత కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.
2. పిల్లల భద్రత: మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు.
3. డీజేలు మరియు టపాసుల నిషేధం: శబ్ద కాలుష్యం నియంత్రణకు ఈ ఆంక్షలు విధించబడ్డాయి.
4. మద్యం మత్తులో వాహనాలు నడపరాదు: వేగం అదుపు తప్పితే కఠిన చర్యలు తప్పవు.




శామీర్ పేట సీఐ శ్రీనాథ్

5. బహిరంగ రహదారుల ఉపయోగం: రోడ్లను బ్లాక్ చేసి వేడుకలు నిర్వహించవద్దు.
6. నిషేధిత డ్రగ్స్: గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటారు.
7. మద్యం షాప్‌ల నియంత్రణ: షాప్‌లు నిర్ణీత సమయంలో మూసివేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.
8. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవన నిషేధం: ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదవుతాయి.

డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు: పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తారు.
ఎమర్జెన్సీ సేవలు:చట్ట ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐలు హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని పొందాలని సూచించారు. ప్రజలకు పిలుపు:ఉత్సవాలను సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోండి. కానీ చట్టాన్ని ఉల్లంఘించి ఇతరుల భద్రతకు ముప్పు కలిగించే చర్యలకు తావు ఇవ్వకండి అని సీఐలు విజ్ఞప్తి చేశారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో డీజే లకు ఎలాంటి పర్మిషన్ లేదు

## బషీరాబాద్ ఎస్ఐ శంకర్

బషీరాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః బషీరాబాద్ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలని బషీరాబాద్ ఎస్ఐ శంకర్ తెలిపారు. మద్యం తాగి బండి నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. రోడ్లపై కేక్ కటింగ్, మద్యం సేవించి అల్లర్లకు పాల్పడడం వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. రోడ్లు, బహిరంగ ప్రదేశాలలో డీజేలు, సౌండ్ సిస్టంలు వినియోగిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి బృందాలుగా పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు. రోడ్లపై అర్ధరాత్రి వేళ ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ, ప్రమాదరకరంగా డ్రైవ్ చేస్తే అలాంటి వారి లైసెన్సులు రద్దు చేయడం తో పాటు




కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, హెల్మెంట్ లేని ప్రయాణాలు చేయవద్దంటున్న పోలీసులు మద్యం మత్తులో ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే తమ కుటుంబసభ్యుల పరిస్థితి ఏమిటనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే కోర్టులో హాజరు పరుస్తామని హెచ్చరించారు.

# మణికొండ సగర సంఘం నూతన కమిటీ ఏర్పాటు



మణికొండ, మేజర్ న్యూస్(డిసెంబర్ 30)ః మణికొండ మున్సిపల్‌లోని సగర సంఘం నూతన కమిటిని ఏర్పాటుచే యగా సంఘం నూతన అధ్యక్షులుగా గుంటి వెంకటస్వామిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగర సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి పదవిని అప్పగించినందుకు సంఘం సభ్యులకు అందుబాటులో ఉండి సమస్యలను తీర్చుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంటి గోపాల్ సాగర్, వేముల కృష్ణసాగర్, కోశాధికారి పోతులపల్లి కృష్ణయ్య, అన్నేల నాగేశ్వర సాగర్, ఉపాధ్యక్షులు కందురి అశోక్ సాగర్, రాంపూరం నర్సింహులు సాగర్, గుంటి కృష్ణసాగర్, గౌరవ సలహదారులు చీర్ల కాశన్న సాగర్, అస్కాని నాగరాజు సాగర్,చిలుక బుచ్చన్నసాగర్, ఆస్కాని వెంకటస్వామి సాగర్, సంయుక్త కార్యదర్శులు వేముల అశోక్‌సాగర్, కందూరి రఘుపతి సాగర్, కందూరి బాలకృష్ణ సాగర్, సుక్కలి వెంకటేశ్ సాగర్, కూరుకుంట్ల శేఖర్‌సాగర్, చీర్ల నాగరాజు సాగర్, గుంటి రవి సాగర్ రాంపూరం బాలరాజ్, నర్సింహసాగర్, ప్రచార కార్యదర్శులు కురుకుంట్ల రిగి సాగర్, జి. రాజు సాగర్, చిలుక విష్ణు, రాంపూరం రమణ, బూదురు యాదయ్య పాల్గొన్నారు.

# నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలి

**పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి**

**ఎస్.ఎఫ్.ఐ 55వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్**

శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30) : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర ప్రజాస్వామ్యం సోషలిజం జెండా ను జిల్లా అధ్యక్షులు కె వై ప్రణయ్ ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకులు మల్లేష్, విక్రమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎస్ఎఫ్ఐ 1970లో కేరళలో ఏర్పడి ఇప్పటివరకు విద్యారంగ సమస్యల పైన అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐ అని తెలిపారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకోసం, ప్రభుత్వ పాఠశాల, కళాశాల లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు. దేశంలో శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కానీ నూతనంగా ఏర్పడ్డ బీజేపీ ప్రభుత్వం విద్యలో మతోన్మాదాన్ని, కాషాయకరణను తీసుకొచ్చి పూర్తిగా విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని వారు తెలిపారు. నూతన విద్యా విధానం 20-20 తీసుకువచ్చి విద్యలో కులాన్ని , కుల వృత్తులపరంగా పాఠ్యాంశాలు చేర్పిస్తున్న పరిస్థితి ఉంది. ఈ నూతన విద్యా విధానం వలన ప్రైమరీ విద్యకు పేద విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి ఉందని తెలియజేశారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థుల యొక్క జీవితాలు బాగుపడతాయని కోటి ఆశలతో ఎదురుచూస్తున్న విద్యార్థులకు నిరాశే ఈ



కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉంది. దాదాపు విద్యార్థులు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ 8700 కోట్లు పైచిలుకు పెండింగ్లో ఉన్న పరిస్థితి ఉంది ఇంతవరకు కూడా విద్యారంగం పైన స్కాలర్షిప్ల పైన ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించిన దాఖలాలే లేవు కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి, అదేవిధంగా నూతన విద్యా విధానాన్ని అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బి. అరుణ్ మండల కమిటీ సభ్యులు తరుణ్, అఖిల్, సతీష్, అనూష, ప్రవళిక, దినేష్, తనిష్క్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రతిభ పరీక్షలు



చేవెళ్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30) ః చేవెళ్ల మండల విద్యా. దికారి కార్యా లయంలో సోమవారం సాంఘిక శాస్త్రం ఫోరం ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో పురన్‌దాస్, టీపీయూఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఘనాపురం సురధీర్ మాట్లాడుతూ.... విద్యార్థులకు పోటీ పరీక్షల్లో పాల్గొని ప్రతిభ చాటాలని, ఇలాంటి పరీక్షల్లో విద్యార్థులు పాల్గొంటే త్వరలో జరిగే 10వ తరగతి పరీక్షల్లో 10జీపీఏ సాధించే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో గ్రూప్-1, గ్రూప్-2 లాంటి పరీక్షల్లో ప్రశ్నలు ఎలా ఉంటాయో తెలుస్తుందన్నారు. బహుళైశ్చిక ప్రశ్నలను ఎదుర్కోవడం విద్యార్థులకు సరాళంగా మారుతుందన్నారు. రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రతిభ పరీక్షలు జరిగాయని, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు జనవరి 4న జడ్పీహెచ్ఎస్ సాహెబ్‌నగర్ హయత్‌నగర్ మండలంలో నిర్వహించబడుతుందన్నారు.ఇంగ్లీష్ మీడియం ప్రథమ బహుమతి చేవెళ్ల జడ్పీహెచ్ఎస్ బాలికల (దుర్గాభవాని), ద్వితీయ బహుమతి అంతారం జడ్పీహెచ్ఎస్ (వైష్ణవి), తృతీయ బహుమతి కమ్మెట జడ్పీహెచ్ (పవన్‌కుమార్), తెలుగు మీడియంలో ప్రథమ బహుమతి రక్షిత జడ్పీహెచ్ఎస్ చేవెళ్ల, ద్వితీయ బహుమతి భవాని జడ్పీహెచ్ఎస్ ఖానాపూర్, తృతీయ బహుమతి నితీషా జడ్పీహెచ్ఎస్ ఖానాపూర్ సాధించారు. వీరికి ఎంఈవో పురన్‌దాస్, టీపీయూఎస్ గౌరవ అధ్యక్షులు ఘణపురం సురదీర్, అంతారం పాఠశాల హెచ్ఎం రామారావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపాల్, సాంఘిక శాస్త్రం మండల కన్వీనర్ అపర్ణ, ఉపాధ్యాయులు రాజు, శ్రీకాంత్, కృష్ణ, వెంకటరమణ, అలవేలు, వెంకటేష్, రాఘవేందర్, నవనీత, సుదర్శన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## కబ్జాల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడండి: సుధీర్ గౌడ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30): కబ్జాల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలని గుర్జని సుధీర్ గౌడ్ అధికారులను కోరారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మామిడిపల్లి గ్రామం సర్వేనెంబర్ 99/1 లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జారాయుల్లు ఇష్ట రాజ్యాంగ కబ్జా చేస్తున్నారని, అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపించారు. మామిడిపల్లి గ్రామానికి సంబంధించిన భూమిని ఇలా కబ్జా చేసుకుంటూ పోతే రానున్న రోజులలో మామిడిపల్లిలో ఒకప్పుడు ప్రభుత్వ భూమి ఉండేది అని చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, మండల రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి కబ్జాకు గురైన భూమిని కాపాడాలని సుదీర్ గౌడ్ కోరారు. అలా కాని పక్షంలో మామిడిపల్లి ప్రభుత్వ భూమిపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## సీపీఎం జిల్లా కార్యదర్శిగా పగడాల యాదయ్య

**★ 25 మందితో జిల్లా కమిటీ ఏర్పాటు**



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30) : సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా మండలంలోని చెన్నారెడ్డి గూడ గ్రామానికి చెందిన పగడాల యాదయ్య ఎన్నికయ్యారు. ఈ నెల 28, 29 న ఇబ్రహీంపట్నంలో జరిగిన జిల్లా మహాసభల్లో 25 మందితో కూడిన జిల్లా కమిటీని, జిల్లా కార్యదర్శిగా పగడాల యాదయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తామన్నారు. అందరిని సమన్వయం చేసుకొని ఐక్యపోరాటాలు నిర్వహిస్తామన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని తెలిపారు. జిల్లాలో ముందు తరం కమ్యూనిస్టులు నెలకొల్పిన పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామని అన్నారు.

# ఉపాధ్యాయులకు రక్షణ చట్టం తేవాలి

**ఎస్ఎల్ టీఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎండి.బషీర్**



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30): బావి భారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులపై దాడి చేయడం బాధాకరమని, ఉపాధ్యాయులకు రక్షణ చట్టం తేవాలని ఎస్ఎల్ టి ఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం డి బషీర్ అన్నారు. ఆయన పత్రిక ప్రకటనలు తెలుపుతూ.. తుక్కుగూడ మున్సిపాలిటీ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై దాడిని ఖండిస్తూ సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉపాధ్యాయులను అవమానకర అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడి చేయడం సమాజానికి మంచిది కాదని అన్నారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండాలంటే ఉపాధ్యాయులకు రక్షణ చట్టం ప్రభుత్వం తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస శర్మ, ఉపాధ్యాయులు,విజయ మోహన్ రెడ్డి,సురేష్,కృష్ణ,గ్లోరీ, కౌసల్య, శ్రీవాణి, ఉపాద్యాయులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుడు కంబాలపల్లి రాములు పై అయ్యప్ప స్వాముల దాడిని ఖండిస్తూ సోమవారం ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కంద పెద్ద పెద్ద నరసింహ దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాదిగ బిడ్డ పై దాడిని ఖండిస్తున్నామని దళితుల మీద దాడులు జరిగితే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## బీజేఎంసీలో మొదటి వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డిని కోరిన ఆయా కాలనీలవాసులు**



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించడమే ప్రధాన కర్తవ్యమని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలో ఒకటవ వార్డు రంగారెడ్డి కాలనీ, శ్రీనివాస్‌నగర్ కాలనీ, ఇతర కాలనీలలో డ్రైనేజీ, రోడ్డు సమస్యల గురించి కార్పోరేషన్ డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అన్ని సమస్యలను పరిష్కరిస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన కొత్తగూడ

**★ శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు**



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30) : కందుకూరు మండలంలోని కొత్తగూడలో అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. సోమవారం అయ్యప్ప మహాపడిపూజ, ఇరుముడి పూజా కార్యక్రమాన్ని గురుస్వామి చంద్రమోహన్‌నాయర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా పడిపూజకు అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. స్వామిని స్మరిస్తూ ప్రముఖ గాయకుడు జంగి రెడ్డి భజన కీర్తనలతో పాటలు పాడారు. 18 పడిమెట్లకు పూజలు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. అనంతరం 30 మంది అయ్యప్ప మాలదారులు ఇరుముడులు కట్టుకొని శబరిమలకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, శేఖర్ గౌడ్, సురేందర్ రెడ్డి, అయ్యప్ప స్వాములు, భక్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు తగ్గే అవకాశం

● నూతన సంవత్సర వేడుకల్లో డీజిల్ నిషేధం

● మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

● కరణ్ కోట్ ఎస్ఐ పి.విఠల్ రెడ్డి

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 30)ః తాండూరు మండలం కరణ్ కోట్ పోలీసు స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు తగ్గే అవకాశం ఉందని కరణ్ కోట్ ఎస్ఐ పి.విఠల్ రెడ్డి తెలిపారు. ఏడాది ముగింపు సందర్భంగా ఆయన పోలీసు స్టేషన్ లో ఏడాది పాటు జరిగిన కేసులపై వివరాలు వెల్లడించారు. 2024లో 290 కేసులు నమోదయ్యాయని, వాటిలో దొంగతనాలకు సంబంధించి 19 కేసులు నమోదు కాగా, దొగలించిన సొమ్ము రూ.14లక్షల 64వేలు ఉందని తెలిపారు. వీటిలో రూ.10లక్షల 17వేలను రికవరీ చేసి 70శాతం సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 20 రోడ్డు ప్రమాదాలు జరుగగా, 7గురు మృతి చెందారని, ప్రమాదాల్లో 17 మంది గాయాలపాలయ్యారని వివరించారు. పోలీసు స్టేషన్ పరిధిలో 25 మిస్సింగ్ కేసులు నమోదు కాగా, 23 కే సులు ఛేదించడం జరిగిందన్నారు. పేకాట కేసులు 20, ఆప్కారి విభాగంలో 11కేసులు నమోదు, సివిల్ సప్లయ్ విభాగంలో 2 కేసులు, ఇసుక అక్రమ రవాణాలో 11 కేసులు, చైల్ లైబర్ కేసులు 4, ఓవర్ లోడ్ వాహనాలు జప్తు కేసులు 25, డ్రంక్ అండ్ డ్రైవ్ ను రికవరీ చేసి 70శాతం సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. హత్య కేసు 1 నమోదైనట్లు చెప్పారు. దాదాపు అన్ని కేసుల్లో దాదాపు అన్ని కేసుల్లో పురోగతి సాధించడం జరిగిందని ఆయన వివరించారు.




**నేడు రాత్రి డీజేలు నిషేదంః**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రజలంతా నిబంధనలకు లోబడి మాత్రమే సంబరాలు జరుపుకోవాలని ఎస్ఐ విఠల్ రెడ్డి సూచించారు. నేడు రాత్రి యువత మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. డీజేలు పూర్తిగా నిషేధించడం జరిగిందని ఆయన చెప్పారు.నేటి రాత్రి ప్రతి వాహనాన్ని తప్పక తనిఖీ చేస్తామని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని తెలిపారు.నూతన సంవత్సవం పేరుతో తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని చర్యలు ఆయన హెచ్చరించారు.

# న్యూ ఇయర్ వేడుకలకు దూరంగా ఉండండి

● అర్ధరాత్రి బయట తిరిగితే కఠిన చర్యలు

● ఎస్ఐ మధుసూదన్ రెడ్డి

పూడూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః న్యూ ఇయర్ వేడుకల పేరుతో యువకులు అర్ధరాత్రి బయట తిరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని చన్గోముల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు. పూడూరు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రజలు /యువకులు ఎవరైనా అర్ధరాత్రి బయట తిరిగితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యంగా యువకులు మద్యం సేవించే రోడ్లపైకి వస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. మైనర్లకు తల్లిదండ్రులు బైకులు ఇస్తే ఎవరిది బాధ్యత..? తాగి డీ జే లు పెట్టి అర్ధరాత్రి రోడ్ల పైన తిరిగితే ఎంతటి వారైనా ఎవరు చెప్పినా వినేది లేదని అన్నారు. తాగిన మైకంలో ప్రమాదాల గురై తల్లిదండ్రులకు బాధ మిగిల్చకుండా ఉండాలని అన్నారు. అర్ధరాత్రి తప్ప తాగి వాహనాలు నడిపితే



ప్రమాదాలు జరిగితే ఎవరిది బాధ్యత మీ తల్లిదండ్రులకు బాధ నింపకండి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి అని సూచించారు. రోడ్డు భద్రత విద్యపై అవగాహన లేక ఎంతోమంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని తెలిపారు. శరీర భాగాలు పాక్షికంగా కానీ సంపూర్ణంగా కానీ దెబ్బతిని మీ లక్ష్యాన్ని చేరుకోలేని స్థితిలో ఉంటే మీ భారం కుటుంబం మీద పడుతుంది ఆలోచించండి అని సూచించారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పిఆర్టియు కృషి

● డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డీ

● మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్

● పాంబండ ఆలయంలో పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించడంలో పిఆర్టియు ఎనలేని కృషి చేస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ రామలింగశ్వర స్వామి ఆలయంలో పిఆర్టియు 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని, తల్లి దండ్రుల తర్వాత పూజ్యనియ స్థానం ఉపాధ్యాయులదేనని కొనియాడారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర, ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఇంకా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రయత్నం చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్, పిఆర్టియు మండల అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, గౌరవాధ్యక్షులు నరసింహులు, ప్రధాన కార్యదర్శి బసవరాజ్, రాష్ట్ర బాధ్యులు పెంటయ్య, జైపాల్ రెడ్డి, సతీష్, తవూరియా, శ్రీశైలం, కృష్ణయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శరత్ కృష్ణ, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అజ్మతుల్లా, జిల్లా, మండల ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.



పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘ నాయకులు

# శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి గిరి ప్రదర్శనకు పరిగి మున్సిఫ్ కోర్టు జడ్జిని ఆహ్వానించిన దేవాలయం చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి



జడ్జి దంపతులను సన్మానిస్తున్న శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి

కుల్కచర్ల మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః దక్షిణ భారతదేశంలోనే ఏకశిలా పర్వతముగా పేరు గాంచిన శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి గిరి ప్రదర్శనకు రావాలని పరిగి మున్సిఫ్ కోర్టు జడ్జి నాగుల శిల్ప ను శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి కోరారు.సోమవారం మండల పరిధిలోని శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి పరిగి మున్సిఫ్ కోర్టు జడ్జినాగుల శిల్ప శివకృష్ణ దంపతులు శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. దర్శనానికి వచ్చిన జడ్జికి సన్మానం చేసిన చైర్మన్ కోట్ల పాల్ రెడ్డి శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షణకు రావాలని ఆహ్వానించారు. తప్పకుండా దేవాలయం గిరి ప్రదర్శనకు వస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పూజారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్‌ను కలిసిన దోమ మండల బిఆర్ఎస్ నాయకులు



దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30)ః హైదరాబాద్ నగరంలోనీ తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుని మర్యాద పూర్వకంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సమక్షంలో దోమ మండల బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ ను కలిశారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చేర్మెన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి మల్లేశం, యూత్ అధ్యక్షులు మచ్చేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి మల్లేపల్లి నర్సింలు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంఘిక శాస్త్రంపై పట్టు సాధించాలి

● మండల ఎంఈఓ హబీబ్ అహ్మద్




విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న ఉపాధ్యాయులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః విద్యార్థులు సాంఘిక శాస్త్రం పై పట్టు సాధించాలని మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ సోషల్ ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి అజ్మత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి అభిబ్ అహ్మద్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మోహన్, భాస్కర్, వెంకటయ్య, అనిల్, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన

● 21వ రోజు ఉద్యమం దూకుడు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః


మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి నిరసన కొనసాగిస్తూ 21వ రోజుకు చేరుకున్నారు. జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఈ నిరసనలో వారు కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి చిత్ర పటానికి భజనలు చేస్తూ, పాటల రూపంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. కొందరు తెలియని వ్యక్తులు పంపిన తప్పుడు సందేశాల కారణంగా రాష్ట్రంలో కొంతమంది ఉద్యోగులను పోలీసులు ఉదయం గృహ నిర్బంధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఫణి, ఉపాధ్యక్షులు దేదీప్య, కోశాధికారి మల్లేశ్, వి. కిరణ్ కుమార్ (కంప్యూటర్ ఆపరేటర్), శ్రీనివాస్ (ఎంఐఎస్), సతీష్ రెడ్డి (సీఆర్పీ), ఐఈఆర్పీ జగన్,పిటిఐ నిర్మల, సత్యనారాయణ (విచారణాకర్త) పాల్గొన్నారు.మేడిపల్లి మండల ప్రైవేట్ పాఠశాల సంఘం నేతలు మధుకర్ రెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. జేఏసీ నాయకులు ఉద్యోగుల్లో ఉత్సాహం నింపుతూ, తప్పుడు సందేశాల ప్రభావానికి లోనవ్వకుండా, రాష్ట్ర జేఏసీ నుండి వచ్చే అధికారిక సమాచారం మాత్రమే నమ్మాలని సూచించారు.

## కొత్త సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి :చేవెళ్ల ఏసీపీ కిషన్




చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 30) : నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని చేవెళ్ల ఏసీపీ కిషన్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... కొత్త సంవత్సర వేడుకలు జరుపుకునే యువతీ, యువకులు, చిన్నారులు, పెద్దలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రమాదాలకు దూరంగా ఉంటూ ఇళ్లలో కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవాలన్నారు. రోడ్లపైకి వచ్చి వేడుకలు జరుపుకునే యువత పోలీసులకు సహకరించాలని సూచించారు. డిసెంబర్ 31 రాత్రి పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టమైన బందోబస్తు, పెంట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ, గ్రామ ప్రాంతాల్లో డ్రంక్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామని, బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవంచానీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## హనుమాన్ ఆలయ అభివృద్ధికి రూ.51వేల విరాళం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 30) : చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం అభివృద్ధికి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడి రూ. 51వేల విరాళం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....దేవాలయాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమన్నారు. హనుమంతుని అశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడు ఉండి సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతను సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు రాములు, సత్తయ్యగౌడ్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## కఠిన దీక్షతో అయ్యప్ప స్వామి ఇరుముడి: దేప భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30):41 రోజులు అయ్యప్ప స్వాములు కఠిన దీక్ష చేసి ఇరుముడి కట్టుకొని స్వాములు శబరిమల వెళుతారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. మహేశ్వర్ నియోజకవర్గ కందుకూరు మండలం, కొత్తగూడ గ్రామం, ఆంజనేయస్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములు నిర్వహించిన ఇరుముడి కార్యక్రమంలో దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అయ్యప్ప దీక్షలో ఎన్నో కఠిన నియమాలు ఉంటాయని, అయ్యప్ప ఆశీర్వాదంతో స్వాములు 41 రోజులు దీక్ష పూని అయ్యప్పకు నిష్టగా పూజలు చేసి, ఇరుముడి కట్టుకొని శబరిమల వెళ్తారని అన్నారు. అయ్యప్ప కృపాతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొక్క భూపాల్ రెడ్డి, పందుల వెంకటేష్ గౌడ్, పాండు గౌడ్, శేఖర్ గౌడ్, మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ముత్యం రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి : కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ రాజన్నగుట్ట శివాలయంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ ఆనంద్‌గురు స్వామి కరకములచే అయ్యప్ప స్వామికి అభిషేక అర్చనలు ఘనంగా జరిగాయి. మన్నె మహేందర్ గురుస్వామి, మన్నె సాయి, మన్నె ప్రణయ్ పూజను చేయించారు. రఘు పెద్ద బావి మణికంఠ భజన మండలి వారు అయ్యప్ప స్వామి గీతాలను ఆలపించి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. అయ్యప్ప భక్తి పాటలతో ఆ ప్రాంతం అంతా మార్మోగిపోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కౌన్సిలర్ కే.ఉషారాణి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## భూ భారతి వల్ల రైతులకు ప్రయోజనం

★ పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30) : గత ప్రభుత్వం 2020లో తెచ్చిన ధరణి ఫోర్టల్‌ను రద్దు చేసి కొత్తగా తెలంగాణ భూ భారతి2024 కొత్త చట్టం అమలులోకి తేవడం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. భూ భారతి2024 కొత్త చట్టం తేవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ధరణి చట్టం వల్ల లక్షలాది మంది రైతులకు చాలా సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు. ధరణి ఫోర్టల్ సాఫ్ట్‌వేర్‌లో చాలా అవకతవకలు జరిగి చాలామంది రైతులు తమ భూములను కోల్పోయారని తెలిపారు. కొత్త చట్టంతో సామాన్య ప్రజలకు ఇబ్బంది ఉండకుండా, తప్పులు పునరావృతం కాకుండా మేధావులతో చర్చించి ఈ చట్టం తేవడం పట్ల భూమికి పూర్తి భద్రత కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు సులువుగా ఉండే భూ భారతి తేవడం పట్ల రాష్ట్ర ప్రజలు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## ఉమర్ ఖాన్ గూడ, సంఘీ నగర్‌లో ఏకగ్రీవంగా బూతు స్థాయి అధ్యక్షుల ఎన్నిక



తుర్కయంజాల్, మేజర్ న్యూస్, (డిసెంబర్ 31) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉమార్ ఖాన్ గూడ, సంఘీ నగర్ బూత్ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 208వ బూత్ అధ్యక్షులుగా నల్ల బాల్ రెడ్డి, 209వ బూత్ అధ్యక్షులుగా నల్ల మల్లారెడ్డి, 210వ బూత్ అధ్యక్షులుగా తూళ్ళ శివ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి యంజాల్ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కందాల బలదేవ్ రెడ్డి, కరాడి అనిల్ కుమార్ ఎన్నికల పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలు భారత దేశం వైపు చూస్తున్నాయి అని అన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయి నుండి నిబద్ధతతో పని చేసి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారు దానయ్య, తూల శంకరయ్య గౌడ్, బండారు శ్రీశైలం కురుమ, కాలే శ్రీహరి, సుధాకర్ గౌడ్, మేకల తరుణ్ కుమార్, ప్రాణేష్, దత్తు, పాల్గొన్నారు.



## బీజేఎంపీ శ్రీశ్రీశ్రీ జ్ఞాన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో యాగం



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ శ్రీశ్రీశ్రీ జ్ఞాన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సినీ నిర్మాత రవిచంద్ర సుదర్శన యాగం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ ఇండస్ట్రీ చైర్మెన్ కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సుదర్శన యాగం వల్ల దేవాలయానికి మంచి జరగాలనే సంకల్పంతో రవి చందు ఈ యాగం చేయించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ ఎస్.రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గూడెపు రాఘవులు, నల్ల నర్సింహ్మరెడ్డి, సుబ్బారావు, గూడెం రామారావు, మహిళా కమిటీ పద్మావతి స్రవంతి, స్వర్ణ, సుగుణ, సునిత, బాణాల సరస్వతీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 30) : విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి.జైపాల్‌రెడ్డి అన్నారు. ఆర్ఆర్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా చేవెళ్లలోని వివేకానంద కళాశాలలో సోమవారం కబడ్డి పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. దేశానికి వజ్రాసంకల్పం కలిగిన యువకులు అవసరమన్నారు. ఈ క్రీడల్లో పోటీల్లో 8గ్రామాలకు చెందిన 5జట్లు పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడకారులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చేవెళ్ల ఖండా కార్యకారిని బూర్ల కుమార్, ప్రవీణ్‌కుమార్, రవికాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌లు పేదలకు వరం



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30) : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొద్దు ధర్మపురి, దరా వెంకటేష్‌లు అన్నారు. వట్టినాగులపల్లికి చెందిన రాసురి లలిత, పర్మల మల్లేష్ యాదవ్, మందుముల నిఖిల్‌రెడ్డిలకుసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ.. అర్హులైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్‌లను అందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శేఖర్, రాసురి చంద్రయ్య, మందుముల వెంకట్ రెడ్డి, పార్మల మధు యాదవ్, భాపన్ సాయి తివారి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుల్లో గుర్తుతెలియని వ్యక్తి శవం



శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30) : శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో వురి వేసుకుని ఆత్మహత్య చేసుకుని చనిపోయిన గుర్తు తెలియని వ్యక్తి శవాన్ని గుర్తించారు. ఎవరైనా తెలిసిన వాళ్ళు ఉంటే సంప్రదించాలని శంషాబాద్ రూరల్ పోలీస్ అన్నారు.

# ప్రతి పౌరుడు హక్కుతో పాటు భాద్యతను గుర్తించాలి

● కులమతాలకు అతీతంగా కలిసి జీవించాలి.

● వార్డెన్ తుల్జారాం గౌడ్.

మర్పల్లి మేజర్‌న్యూస్ (డిసెంబర్30)ప్రతి పౌరుడు తమ హక్కులతో పాటు భాద్యతను కూడా గుర్తించాలనీ సంగంలో కులమతాలకు అతీతంగా అందరుకలిసి మెలసి జీవించాలనీ సరిపురం వార్డెన్ తుల్జారాం గైడ్,ఆర్,ఐ మాధవరెడ్డిలుపేర్కొన్నారు.మర్పల్లి మండలంలోని పంచలింగాల్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందర్బముగా పంచాలయతీ కార్యదర్శీ సాయికిరణ్ అధ్యక్షతన పైరులకుకు హక్కులు భాద్యతలపై అవగహాన కార్యకర్మాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా వార్డెన్ తుల్జారాంగౌడ్‌మాట్లాడుతూ పౌరులు తమకు హక్కులున్నాయనీ ఇష్టరీతిగా వ్యవరిస్తూ ఇతరుల హక్కులకు బంగం కలించకూడదనీ ఆయన అన్నారు.సంగంలో కులమతాలకులకు అతీతంగా, అందరు కలిసి మెలసి జీవించాలనీ,ఒకరిపై మరోకరు ద్వేశించుకోరాదనీ కలిసి ఉంటేనే కలదు సుఖమనీ ఆయన అన్నారు.గ్రామాలలలో జరిగే ఉత్సవాలకు అందరు గతంలో ఏలా కలిసి మెలసీ జరుపుకునే వారో అలానే అందరు కలపి మెలసీ జరుపుకోవాలనీ ఆయన హాతవు పలికారు.నేడుకొందరు యువకులు చెడువ్యసనాలకు అలవాటు పడి తమ నిండు జీవితాలను నాశనం చేసుకుంటున్నారనీ దేవుడిచ్చిన మానవ జన్మ మళ్ళి వస్తదో రాదో కాని ఇప్పుడే




తమ జీవితలక్షాను మంచి మార్గంలో నడుచుకోవాలన ఆయన తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ బి.నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపట్ల శ్రద్ద వహించాలనీ చెడుమార్గాల జోలికి వెళ్ళకుంటా తమ తల్లీ,దండ్రులను ఉపాద్యాయులను అనుసరిస్తూ తము ఉన్నత స్థానంలోకి వచ్చి నలుగురు మెచ్చేలా సంఘంలో గౌరవంగా జీవించాలనీ ఆయన అన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో కానిస్టేబుల్ సంతోష్ గ్రామస్తులు పాల్గోన్నారు.

# అభివృద్ధి పనులకు సహకరించాలి


● కడా ప్రత్యేకాధికారి కే.వెంకట్‌రెడ్డి



అంబేడ్కర్ చౌరస్తా విస్తరణ మ్యాప్‌ను చూయిస్తున్న కడా ప్రత్యేకాధికారి కే.వెంకట్‌రెడ్డి

కొడంగల్, డిసెంబరు 30 (మేజర్ న్యూస్): అభివృద్ధి పనులకు సహకరించాలని కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ (కడా) ప్రత్యేకాధికారి కే.వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కొడంగల్ పట్టణంలోని ప్రధాన కూడలి అంబేడ్కర్ చౌరస్తా విస్తరణపై ప్రజా సంఘాల నాయకులతో అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. కొడంగల్ మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, ఎస్ఐ జీవీ.సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కొడంగల్ మున్సిపల్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, అధికారులు



అభివృద్ధి పనులకు అధికారులతో కలిసి శంకు స్థాపన చేస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

కొడంగల్, డిసెంబరు 30 (మేజర్ న్యూస్): కొడంగల్ మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో రూ.10 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు సోమవారం అధికారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ మున్సిపల్ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. దశల వారీగా నిధుల మంజూర్‌తో ప్రతీ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర అభిఅభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పనుల్లో అలసత్వం వహించకుండా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు. అంతకు ముందు స్థానిక కడా కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, కడా ప్రత్యేకాధికారి కే.వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ తదితరులతో కలిసి కొడంగల్ మండలంలోని అంగడిరైచూర్, అప్పాయిపల్లి, చిన్ననందిగామ, చిట్లపల్లి, ఇందనూర్, కొడంగల్, నాగారం, పర్సాపూర్, పెద్దనందిగామ, రావుల్‌పల్లి, రుద్రారం, టేకుల్‌కోడ్, ఉడిమేశ్వరం, ఉప్పర్‌పల్లి గ్రామాలకు చెందిన 98 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం ఆడపడుచుల పెళ్లిలకు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ కృష్ణంరాజు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు నయీమ్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, మండల ప్రచార కార్యదర్శి సోమశేఖర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్‌రాజ్, మున్సిపల్ కౌన్సిలంలు శంకర్‌నాయక్, రమేశ్, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ మునీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆసిఫ్‌ఖాన్, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు సంజీవరెడ్డి, బాల్‌రెడ్డి, సయ్యద్ అంజద్, నాయకులు టి.సాయిలు, ఎస్ఎం.గౌసన్, కే.శ్రీనివాస్, తార్యా నాయక్, రాములు, యాదిరెడ్డి, సయ్యద్ హామీద్, అశ్వాఖ్, రమేశ్, ఎల్.చంద్రప్ప, ఎండీ.ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## డిఈఈ సెట్ అభ్యర్ధుల వెబ్ ఆప్షన్లకు మరో అవకాశం

● డైట్ కళాశాల ప్రిన్సిపల్ కె. రామాచారి

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30)ః

డీఈఈ సెట్ - 2024-26 ఉమ్మడి రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాలలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలల్లో డి.ఈ.ఈ.సెట్ 2024-26 రెండు సంవత్సరముల కోర్సులో చేరడానికి మొదటి, రెండో విడతలో వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోనివారు సీటు కేటాయించిన కళాశాలలల్లో రిపోర్ట్ చేయనివారు కూడ 02-01-2025 నుంచి 04-01-2025 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ కే. రామాచారి తెలిపారు. ఆలాగే 09-01-2025 న సీట్లు కేటాయిస్తారని మరియు 09-01-2025 నుంచి చివరి తేది 13-01-2025 వరకు ఫీజు చెల్లించి అలాట్మెంట్ లెటర్ డౌన్లోడ్ చేసుకొని 16-01-2025 నాడు అలాట్మెంట్ లెటర్ తో సీటు అలాట్ అయిన కళాశాలలో ఒరిజినల్ ధృవపత్రలను కళాశాలలో సమర్పించి రిపోర్ట్ చేయాలని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కే. రామాచారి గారు ఒక ప్రకటనలో తెలిపారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

● ఎస్ఐ గిరి



యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః

మండలం పరిధిలోని ముద్దాయిపేట్ గ్రామంలో సైబర్ క్రైమ్ 100 డయల్ పై కళాబృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్-100పై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ గిరి ప్రజలకు సూచించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే,వెంటనే డయల్-100కు కాల్ చేయాలని చెప్పారు. ముద్దాయిపేట్ శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరలో పోలీస్‌శాఖ, కళాబృందం ఆధ్వర్యంలో సోమవారం సైబర్ నేరాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ముఖ్యం యువతి యువకులు పోక్సో కేసుల గురించి, సీసీ కెమెరాల ఉపయోగాలు, రైతులు భూమిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే సమయంలో మోసపోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవహగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గిరి కళాబృందం గ్రామస్తులు పోలీసు సిబ్బంది ఉన్నారు.



# ఓంకార్ సేవలు మరువలేనివి

● పదవి విరమణ ప్రతి ఒక్కరికి తప్పనిసరి

: డాక్టర్ టి.రఘునాథ స్వామి

● ఆరోగ్యశాఖ సేవామూర్తికి గౌరవ ప్రదమైన వీడ్కోలు






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టీ. రఘునాథ్ స్వామి, ఫార్మసిస్ట్ గ్రేడ్-ఎఎ అధికారి జి. ఓంకార్ పదవీ విరమణ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ (దుండిగల్) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్వర్ణలత ఆధ్వర్యంలో జరిగింది .ఈ సందర్భంగా డాక్టర్ రఘునాథ్ స్వామి మాట్లాడుతూ...జి. ఓంకార్ సుదీర్ఘ సేవలు ఆరోగ్య శాఖకు అమూల్యమైనవిగా నిలిచాయి. రోగుల పట్ల ఆయన చూపిన సేవాభావం ప్రశంసనీయమై, అందరికీ ఆదర్శప్రాయంగా ఉంటుంది. పదవీ విరమణ అనంతరం ప్రశాంతమైన జీవితం గడపాలని నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ సత్యవతి (డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ, కీసర), డాక్టర్ మల్లీశ్వరి (జిల్లా కార్యక్రమాధికారి), డాక్టర్ సరస్వతి (జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి) పాల్గొన్నారు. వారు శ్రీ జి. ఓంకార్ సేవలను అభినందిస్తూ, శాలువా మరియు పూలమాలతో ఘన సత్కారం నిర్వహించారు.

# నూతన సంవత్సర వేడుకలకై కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాట్లు

● జిల్లా ఎస్పి కె.నారాయణ రెడ్డి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30)ః నూతన సంవత్సర వేడుకలకు ప్రతి ఒక్కరు పోలీస్ నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. డిజే, సౌండ్ బాక్స్ లకు, పెద్ద పెద్ద శబ్దాలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. రిసార్ట్, ఫామ్ హౌస్ లపై ప్రత్యేకమైన నిఘా వుంటుందనిఎలాంటి ఆశీల్లత కార్యక్రమాలు జరపకూడదన్నారు. మద్యం త్రాగి, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, చేసిన వాహన నియామ నిబందలను పాటించకుండా వాహనాలు నడిపిన వారిపై వాహనాలు సీజ్ చేసి చట్ట ప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 31 డిసెంబర్ అర్ధరాత్రి సమయంలో నూతన సంవత్సరం వచ్చిన సంధార్భంగా ఎవ్వరూ కూడా రేసింగ్‌లు, బైక్ ర్యాలీలు ఎలాంటి అనుమతి లేదన్నారు. నేడు సాయంత్రం నుండి నూతన సంవత్సరం ఉదయం సమయం వరకు జిల్లా లో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నాకాబందీ, వాహన తనికీలు డ్రంక్ – డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. వాహనదారులు ఖచ్చితంగా వాహనాలకు సంబందించిన పత్రాలు కల్గి ఉండాలన్నారు. నూతన సంవత్సరం సంధార్బంగా జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా పెట్రోలింగ్ బందో బస్త్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ అధికారులు పై తెలపబడిన విధులు నిర్వహించే సమయం ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే అట్టి సంఘ టనలను వీడియోలు చిత్రీకరించి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నా రు. ఎవరైనా నూతన సంవత్సర వేడుకలు పెద్ద ఎత్తున్న చేస్తే వారు పోలీస్ డిపార్ట్మెంట్ మరియు ఇతర శాఖల నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకొని, పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులు తెలిపిన నియమ నిబందనలు కచ్చితంగా పాటించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో ఎవరైనా వేడుకల పేరుతో ఇతరులకు ఇబ్బందులు గురిచేసిన యెడల అట్టి వారిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీసు శాఖ నుండి వెలువడిన సూచనలు సలహాలను అతిక్రమించిన వారిపై ప్రజా భద్రత రీత్యా చట్టపరమైన చర్యలను తీసుకోవడము జరుగుతుందన్నారు. ప్రజలకు ఏమైనా శాంతిభద్రతల సమస్య ఉంటే డైల్ 100 కి కాల్ చేయాలని తెలిపారు.

## అన్నోజిగూడ ఎన్టిపిసి చౌరస్తాలో అండర్ పాస్ బ్రిడ్జి

● నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎంపి ఈటెల రాజేందర్



స్థల పరిశీలన చేస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 30) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ ఎన్టిపిసి చౌరస్తాలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి స్ధానిక మున్సి పాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలసి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సోమవారం స్థల పరిశీలన చేశారు. ఈ మేరకు ఆయన మాట్లా డుతూ డిపిఆర్ పనులు పూర్తి అయ్యాయని, త్వరలో బ్రిడ్జి పనులు ప్రారంభం అవుతాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్ కురుమ, సింగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాయకులు ఆకిటీ బాల్‌రెడ్డి, పవన్ రెడ్డి, మహేష్, జితేందర్ నాయక్, సురేష్ నాయక్, నల్లవెల్లి రమేష్ ముదిరాజ్, జవాజీ అశోక్, రేతి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవు

● అదనపు ఎస్పీ టి. వి. హనుమంత రావు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30)ః బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని అదనపు ఎస్పీ టి. వి. హనుమంత రావు హెచ్చరిం చారు. సోమవారం డిపిఓ వికారాబాద్ సమావేశ మందిరంలో జనవరి మాసంలో నిర్వహించే ఆపరేషన్ స్మైల్ –11 కార్యక్రమం లో భాగంగా అనుబంధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి మాట్లాడుతూ... జీవితంలో బాల్యం చాలా గొప్పదని, బాల్యం లేకుంటే ఎంతో కోల్పోయిన వారవుతారని అన్నారు. జిల్లాలో జనవరి1 నుండి 31 వరకు అధికారులు, పోలీసు, లేబర్,స్వచ్ఛంద సంస్థలు, పిల్లల సంక్షేమ కమిటీ, చైల్డ్ లైన్ ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి బాల కార్మికులు లేకుండా కృషి చేయాలన్నారు. జిల్లాకు చెడ్డ పేరు లేకుండా, చట్టానికి అనుకూలంగా సవాల్ గా తీసుకొని తలెత్తుకొని పనిచేసేలా ముందుకు రావాలని ఆయన అన్నారు. పిల్లలకు మంచి జీవితాన్ని ఇస్తున్నప్పుడు కొన్ని సందర్భాల్లో కటువుగా వ్యవహరించవలసి ఉంటుందని, ఏదైనా సమస్యల సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం తరపున కచ్చితంగా మద్దతు ఉంటుందని అదనపు ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. తప్పిపోయిన పిల్లల విషయంలో చైల్డ్ లైన్ ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పని చేయాలన్నారు. ఈ సమావేశంలో పిల్లల సంక్షేమ కమిటీ చైర్మన్ వెంకటేష్,పోలీస్ ఇన్స్పెక్టర్ లు ఆంజనేయులు, అన్వర్ పాషా, బిఆర్ బి కో ఆర్డినేటర్ కాంతా రావు, చైల్డ్ లైన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పూర్తి చేయాలి



మణికొండ, మేజర్ న్యూస్(డిసెంబర్ 30)ః అభివృద్ధి పనులను త్వరితగ తిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కౌన్సిలర్ పురుషోత్తం అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని సోమవారం 18వ వార్డులోని జరుగుతున్న రోడ్డు, డ్రైనేజి పనులను కౌన్సిలర్ పురుషోత్తం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో నాణ్యత పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలో జాగ్రత్తలు పాటించండి

● చట్ట ఉల్లంఘనకు చర్యలు తప్పవు

● పి.వి పద్మజ ఐపీఎస్ డీసీపీ మల్కాజిగిరి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః 2025 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని మల్కాజిగిరి డీసీపీ పి.వి పద్మజ ఐపీఎస్ తెలిపారు. వేడుకలను సురక్షితంగా జరుపుకునేలా సూచనలు అమలు చేస్తామని, ప్రజల భాగస్వామ్యంతోనే శాంతి భద్రతలు కాపాడగలమని పేర్కొన్నారు.

ప్రధాన సూచనలు:

1. సమయ పరిమితి: వేడుకలు రాత్రి 12:30 గంటలలోపు ముగించాలి. ఆపై కొనసాగితే చట్టపరమైన చర్యలు ఉంటాయి.
2. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు:మద్యం తాగి వాహనాలు నడపడం నేరం. పోలీసుల తనిఖీల్లో దొరికితే కేసులు నమోదు చేస్తారు.
3. టపాసులు, డీజేలకు నిషేధం:శబ్ద కాలుష్యాన్ని నివారించడంలో భాగంగా ఈ నిషేధం అమలు.
4. పిల్లల భద్రత:మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు. వేడుకల సమయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం.
5. సభ్యతా ప్రవర్తన:మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటారు.
6. బహిరంగ ప్రదేశాల నియంత్రణ:బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధం, ఉల్లంఘనలకు కేసులు నమోదవుతాయి.
7. సైబర్ నేరాల జాగ్రత్తలు:సైబర్ మోసాలకు గురికాకుండా అపరిచితులకు వ్యక్తిగత లేదా బ్యాంక్ వివరాలు ఇవ్వవద్దు.
8. వాహన నిబంధనలు:ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్ నిషేధం.
9. అనుమతులు:ఏ కార్యక్రమానికైనా ముందుగా పోలీస్ అనుమతులు తప్పనిసరి.
10. అత్యవసర సమయంలో:డయల్ 100కు కాల్ చేసి సహాయం పొందవచ్చు.

ప్రజలు నూతన సంవత్సర వేడుకలను సురక్షితంగా జరుపుకుంటారని ఆశిస్తున్నాం అని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని డీసీపీ పి.వి. పద్మజ ఐపీఎస్ స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే రీ వెరిఫికేషన్‌లో పాల్గొన్న కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర



సర్వే రీ వెరిఫికేషన్‌లో పాల్గొన్న కమిషనర్

గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30) : ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో పకడ్బందీగా చేపట్టడం జరుగుతుం దని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని 10 వ డివిజన్ వినాయక్ నగర్ కాలనీ, 16 వ డివిజన్ లక్ష్మీనగర్, 5 వ డివిజన్ సాయి హర్షకాలనీలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే రీ వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర దరఖాస్తుదారులను కలిసి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో పారదర్శక ంగా సర్వేను చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ నరేందర్‌రెడ్డి, పూర్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు మండల నూతన కమిటీగా జేఏసీ ఎన్నిక





నియమాక పత్రం అందజేస్తున్న దృశ్యం.

యాలాల మేజర్ న్యూస్(డిసెంబర్ 30)ః మండల మాల మహానాడు జేఏసీ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్యం అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘం చైర్మన్, చెరుకు రాంచదర్ ఆధ్వర్యంలో నూతన యాలాల మండల అధ్యక్షులు ఎం నరేష్, ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాస్,కే నర్సింలు, సాయిలు, ప్రధాన కార్యదర్శిగా ఎం నర్సింలు,ఎం అశోక్ , కార్యదర్శిగా ఎం కృష్ణ, వెంకటయ్య, సలహాదారులుగా, వెంకటయ్య, అమృతప్ప, తిమ్మప్ప, బలరాం.. మాల మహానాడు నూతన కమిటీగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాలల అభ్యున్నత కోసమే పాటుపడతామని మాలలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ముందుకు తీసుకెళ్తాం ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు వేసి గ్రామాల్లో ఉన్న మాల సమస్యలను పరిష్కరించడా నికి తోడ్పాటు పడతామని మాలలను ఒక దాటిపైకి తీసుకురాడమే మా లక్ష్యం మాలలకు ఎల్లవేళలా సాయసకాల అందిస్తామని అని కొనియాడారు. రాష్ట్ర నాయకులకు నియోజకవర్గ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## క్వీన్ ఆఫ్ తెలంగాణకు ఎంపికైన చేవెళ్ల మహిళా



చేవెళ్ళ, మేజర్‌న్యూస్(డిసెంబర్ 30) ః గచ్చిబౌలి టీహబ్‌లో నిర్వహించిన క్విన్ ఆఫ్ తెలంగాణ–1 2024 ప్యాషన్ షోలో చేవెళ్ల మండలంలోని తంగడపల్లి గ్రామానికి చెందిన పసుల పర్మయ్య కూతురు పసుల ప్రియాంక ఎంపికైంది. ఈసందర్భం గా ఆమె మాట్లాడుతూ.... విద్యా, ఉద్యోగం, వ్యాపారంలాంటి వాటితో సంబంధం లేకుండా ఇంటికే పరిమితమైన మహిళలకు ఇలాంటి అవకాశాలు కల్పించిన జీ మీడియా యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు. క్విన్ ఆఫ్ తెలంగాణ ఫ్యాషన్ షోకి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని, పెళ్లి తర్వాత ఇలాంటి అవకాశం ఇచ్చిన కుటుం బ సభ్యులకు ధన్యవాదాలని, క్విన్ ఆఫ్ తెలంగాణ మోడల్ అందుకోవ డమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

# పోలీస్‌ల నిబంధనలు రీసార్ట్స్ నిర్వహకులు పాటించేనా..?

● రీసార్ట్‌లలో డీ.జేలతో న్యూ ఇయర్ వేడుకలకు అన్ని ఏర్పాట్లు ● డీజేలు అనుమతి లేదన్న ఎస్పి నారాయణ రెడ్డి

● పోలీస్‌లకు సవాల్‌గా మారిన న్యూ ఇయర్ వేడుకలు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30)ః వికారాబాద్‌లో న్యూ ఇయర్‌వేడుకలు పోలీస్‌లకు సవాల్‌గా మారనున్నట్లు తెలుస్తుంది. సర్పన్‌పల్లి, అనంతగిరి గుట్టు చుట్టు ఉన్న ఉన్న రీసార్ట్‌లలో న్యూ ఇయర్ వేడుకలకు భారీ ఏర్పాటు చేసుకున్నారు. తమ వద్ద డీ.జే ఈవెంట్, డ్యాన్స్, డ్రింక్ మొదలగు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రీసార్ట్ నిర్వహకులు యువతీ యువకులను ఆకర్శించి ఒక్కొక్కరి వద్ద 5 వేల నుండి 8 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఈ వేడుకలకు వేలాది మంది వద్ద బుకింగ్స్ కూడా తీసుకున్నారు. ఇందులో ముఖ్యంగా ఎల్ఈడి డిస్కో లైట్స్, డీజేలు, గుడారాలతో పాటు మిగితా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. నేడు పలు ప్రాంతాలు డీజే శబ్దాలతో మారు మ్రోగనున్నాయి. కాని జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి న్యూ ఇయర్ వేడుకలకు సంబందించి నిబంధనలను విడుదల చేశారు. ఈ నిబంధనలను రీసార్ట్ నిర్వహకులు పాటించడం సాధ్యమేనా..? అనేదే ప్రశ్న. ముఖ్యంగా ఈ నిబంధనలు డిజే, సౌండ్ బాక్స్ లకు, అశీల్లత కార్యక్రమాలకు, మద్యం త్రాగి, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, పోలీస్ డిపార్ట్మెంట్, ఇతర శాఖల నుండి అనుమతులు, సంబురాలు 12 లోపు ముగించాలనే అనే నిబంధనలు ఉన్నాయి. కాని ఈ నిబంధనలను రీసార్ట్ నిర్వహకులు పాటిస్తారా లేదా చూడాల్సి ఉంది. గతంలో రీసార్ట్ నిర్వహకులు ఇష్టానుసారంగా వ్యవహరించడం వలనే అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. అంతేకాకుండా పోలీస్ నిబంధనలను ఏ ఒక్క రీసార్ట్ నిర్వహకుడు పాటించలేదు. ఈ సారి కూడా భారీ శబ్దాలతో ఇష్టానుసారంగా ఈవెంట్‌లు నిర్వహించి స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తారా.. లేదా పోలీస్ నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలో సంబురాలు చేసుకుంటారా వేచి చూడాలి..

# అత్యాచారం కేసులో నిందితునికి జీవిత ఖైదు

● జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30)ః అత్యాచారం కేసులో నిందితునికి జీవిత శిక్ష పడినట్లు జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు. దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 118/2022, పోక్సో క్రింద నమోదు అయినా కేసులో నిందితుడు దాసరి గోవింద్‌కి వికారాబాద్ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్ జడ్జి సిఎచ్. చంద్ర కిషోర్ శిక్ష విధించారు. జీవిత ఖైదు రూ. 1,50,000 జరిమానా విధించారు. రూ. 1,50,000 చెల్లించకపోతే అదనంగా 6 నెలల పాటు సాధారణ జైలు శిక్ష విధించడం జరుగుతుందని జడ్జ్ తెలిపారు. ఈ కేసుకు సంబందించి వివరాలను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి వెల్లడించారు.

# గౌతాపూర్‌లో బాలుడు కిడ్నాప్



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః అమ్మ కొంగుకు కట్టుకున్న ఏడాది బాలున్ని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. ఈ సంఘటన తాండూరు మండలం గౌతాపూర్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కర్ణాటక రాష్ట్రం చిత్తాపూర్ ప్రాంతానికి చెందిన భాష అనే వ్యక్తి భార్య గోరీబీ, ముగ్గురు పిల్లలతో కలిసి గౌతాపూర్ గ్రామానికి వలస వచ్చాడు. గత కొన్ని రోజులుగా గ్రామంలో గ్యాస్ స్టవ్ రిపేర్లు, చిన్న చిన్న మరమ్మత్తుల పనులు చేసుకుంటున్నాడు. ఆదివారం రాత్రి గ్రామంలోని మల్లన్న స్వామి కుటుంబంతో కలిసి గుడివద్ద నిద్రించారు. ఇవాళ ఉదయం తమతో ఉన్న ఏడాది వయస్సు ఉన్న బాలుడు కనిపించలేదు. దీంతో గుర్తుతెలియని వ్యక్తులు ఎవరో ఎత్తుకెళ్లి ఉంటారని భయాందోళనకు గురయ్యారు. ఇదిలా ఉండగా రాత్రి 11 గంటల వరకు బాబుతో ఆడుకున్నానని తల్లి కన్నీటి పర్యంతమైంది. బాలుడు ఎక్కడికైనా వెళతాడేమా అని కొంగుకు కట్టేసుకున్నాని విలపించింది. తెల్లారి చూసే సరికి కొంగును విడిపించి ఎవరో తన కొడుకును ఎత్తుకెళ్లారని రోధిస్తూ చెప్పడంతో స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు.

# బాలికల మరియు మహిళా ఆరోగ్య సమస్యలపై సెమినార్



కీసర, మేజర్ న్యూస్:జన విజ్ఞాన వేదిక కీసర మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంకిరెడ్డిపల్లిలో మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్లో బాలికల మరియు మహిళల ఆరోగ్య సమస్యలపై సెమినార్ జరిగింది. ఈమేరకు కార్యక్రమంకు వక్తగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాంధీ మెడికల్ కాలేజ్ గైనకాలజీ డిపార్ట్మెంటల్ హెడ్ డాక్టర్ రమాదేవి హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లల్లో చిన్నతనం నుండే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి యవ్వన దశలో యువతులలో వారి శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయని ఈ మార్పులతో కొంతమంది యువతులు భయాందోళన గురికావడం మానసికంగా సమస్యలు పెంచుకోవడం నేడు అధికంగా సమాజంలో పెరుగుతున్నాయన్నారు. ఈ ఆరోగ్య సమస్యలపై బాలికలకు మరియు యువతులకు అవగాహన అవసరమని ఈ సెమినార్లను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. నేటి యువతులు మరియు మహిళలు వారి ఆరోగ్య సమస్యలపై సంపూర్ణ అవగాహన లేక అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఆరోగ్య సమస్యలపై పూర్తి అవగాహన పెంచుకొని వాటి నివారణకు సరైన మార్గం ఎంచుకోవడం ద్వారానే వారు త్వరగా ఈ ఆరోగ్య సమస్య నుంచి బయటపడతారన్నారు. ఈరోజు అనేక ప్రవేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్య సమస్యలపై అనేక రకాల టెస్టులు చేయించి అందరి నుండి డబ్బులు దండుకుంటున్నారని ఆరోగ్య చిట్కాలతో అనేక సమస్యలను తగ్గించుకోవచ్చని సూచించారు. వీటిని విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ డి. రాజమణి రాష్ట్ర నాయకులు పిట్టల నాగరాజు ముప్ప శ్రీనివాస్, జిల్లా కోశాధికారి జెన్నీ, ముప్పా ఆశ, పాఠశాల అధ్యాపకులు డి. స్వప్న, ఎన్. ఆదిలక్ష్మి హెల్త్ ఇన్చార్జ్ స్వరూపలు పాల్గొన్నారు.

# సీపీఐ శత వార్షికోత్సవానికి బయలుదేరిన నాయకులు




బహిరంగ సభకు తరలి వెళ్తున్న సీపీఐ నాయకులు

కొడంగల్, డిసెంబరు 30 (మేజర్ న్యూస్) : నల్గొండ జిల్లాలోని ఎన్‌జీ కళాశాలలో శత వార్షికోత్సవాల బహిరంగ సభకు సోమవారం సీపీఐ నాయకులు బయలుదేరి వెళ్లారు. సోమవారం కొడంగల్ నుంచి సీపీఐ నాయకులు ఇందనూర్ బషీర్, ఎండీ.మహిమూద్, ఎస్.శ్యామ్‌సుందర్, మూతుల రాజు, గౌరారం కావలి లక్ష్మణ్, ఎండీ.ముస్తఫా, ఎర్రరాజు, యం.బందెప్ప, తలారి బాలప్ప, కే.బందెప్ప తదితరులు వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

● పరిగి కోర్టు న్యాయమూర్తి శిల్పా రామ కృష్ణ



స్వామివారిని దర్శించుకుంటున్న న్యాయవాది శిల్పా రామకృష్ణ

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని పరిగి కోర్టు న్యాయమూర్తి శిల్పారామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం కుల్కచర్ల మండలం పరిధిలోని బండవెల్కిచర్ల శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆహ్లాదకరమైన వాతావరణంలో స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు అంజిలయ్య, నర్సింలు, ఆలయ అర్చకులు దశరథం, పాండు శర్మ మాజీ బిఎస్ఎఫ్ సైనికుడు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి రోడ్ల పైకి వస్తే కేసులు నమోదు చేస్తాము

● ఉమ్మడి మండలాల ఎస్ఐ అన్వేష్ రెడ్డి




చౌడాపూర్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః నూతన సంవత్సర వేడుకల్లో యువకులు ఉత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఉమ్మడి కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ రెడ్డి హెచ్చరించారు. డీజేల పేరుతో ప్రజలకు ఇబ్బంది కలిగించడంతో పాటు యువకులు మద్యం తాగి రోడ్లపైకి వస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల్లో మైనర్లకు బైకులు ఇస్తే తల్లిదండ్రులే బాధ్యత అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా డీజేలు ఉంటే 100కు డయల్ చేయాలని ఎస్ఐ సూచించారు.

# నూతన సంవత్సర వేడుకలు : చట్ట ఉల్లంఘనకు తావు లేదని ఘట్కేసర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవి హెచ్చరిక



ఘట్కేసర్ , మేజర్ న్యూస్ (డిసెంబర్ 30):నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం వినియోగం మరియు పార్టీ నిర్వహణల్లో చట్టపరమైన నిభందనలు తప్పనిసరి అని ఘట్కేసర్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా మద్యం దావతులు నిర్వహిస్తే, లేదా అన్‌డ్యూటీ చెల్లించని మద్యం మరియు రక్షణ విభాగం మద్యం సీసాలు సరఫరా చేసినట్లు గుర్తిస్తే, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మత్తు పదార్థాలపై కఠిన నిఘా:

ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని, పాన్ షాప్‌లలో లేదా ఇతర ప్రదేశాల్లో మత్తు పదార్థాలు నిల్వ చేసినట్లు నిర్ధారిస్తే సంబంధిత వ్యక్తులు చట్టపరమైన చర్యలకు గురవుతారని ఆయన తెలిపారు.

“అత్యాశతో ఇలాంటి చర్యలకు పాల్పడితే కటకటాల పాలవ్వడం తప్పదు. ఇలాంటి చర్యలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నాం,” అని రవి అన్నారు.

వాహనాల వినియోగంపై సూచనలు:

వాహనాలు నడుపుతూ మద్యం సేవించడం కఠిన నేరమని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి కఠిన చర్యలు తప్పవని ఇన్స్పెక్టర్ రవి చెప్పారు. రోడ్లపై భద్రతకు ముప్పు కలిగించే చర్యలపై ఎటువంటి సడలింపు ఉండదని స్పష్టం చేశారు.

తల్లిదండ్రులకు కీలక సూచన:

యువత కదలికలపై తల్లిదండ్రులు నిఘా పెట్టాలని, వేడుకలు సక్రమంగా మరియు భద్రతా ప్రమాణాలతో జరిపేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత వారి మీద ఉందని సూచించారు.

ఇన్స్పెక్టర్ రవి సూచన:“వినోదాన్ని ఆనందంగా జరుపుకోవాలి. కానీ, చట్టాలు ఉల్లంఘించి, ఇతరుల భద్రతకు ముప్పు కలిగించే చర్యలకు తావు లేకుండా చూడాలి. మద్యం వినియోగం, మత్తు పదార్థాల నిర్వహణపై ఎటువంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించం,” అని ఇన్స్పెక్టర్ రవి అన్నారు.

విభాగాల కఠిన చర్యలు:ఈ నేపథ్యంలో జిల్లా ఎక్సైజ్ శాఖ వేడుకల కోసం ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసింది. ప్రజల సహకారంతో నూతన సంవత్సర వేడుకలను భద్రతా ప్రమాణాలతో జరుపుకునేలా చూడాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.